# మానవత్వం పరిమళించిన వేళ

కె. తాయారమ్మ



ఉషః కిరణాలతో పాటు న్యూస్ పేపరు కూడా వచ్చిపడింది కిటికీలోంచి.

రప్పుమన్న శబ్దానికి కళ్ళు తెరిచి చూసింది జలంధర. ''అప్పుడే తెల్లారిపోతోందా?'' అనుకుంటూ కిటికీ దగ్గరకి నడిచింది మెల్లగా. అరుణవర్ణాన్ని సంతరించుకుని, తూర్పుకొండల మాటు నుండి బైటికి వస్తున్న సూర్య బింబాన్ని చూడడం అంటే ఎంతో సరదా జలంధ రకి!

''కాని.....కాని... ఇప్పుడా ప్రకృతి సౌంద ర్యాలు వెగటుగా అనిపి స్తున్నాయి'' మన స్సంతా గందరగో ళంగా తయారయ్యింది.

రోజు ప్రారంభమ య్యింది.

''తను ఈ గదికి బందీ'' తిండి, నిద్ర తప్పించి మరే దిన చర్యలేదు. ''భగవంతుడు తనకి ఎందుకి లాంటి శిక్ష విధించాడు? తనేం తప్పు చేసింది? అందరూ తనని ఎందుకిలా దూరంగా వుంచుతు న్నారు?''

ఆ గదిలోనే తనకి అన్ని సదుపాయాలు కలిగి వున్నాయి. కాదు...కాదు... తన

వాళ్ళు తనకి అలాంటి సదుపాయాలు కలిగించారు.

"ఎందుకు." జవాబులేని ప్రశ్న.

మెల్లగా వెళ్ళి కాలకృత్యాలు తీర్చుకొని వచ్చింది. "ఇంకా కోడలు కుంతల నిద్రలేచినట్లు లేదు. "ఆదివారం కదా ఓ ఘడియ ఆలస్యంగా లేస్తేనేం?" అనుకొని వుండవచ్చు.

"పనిపిల్ల మల్లి కూడా ఇంకా వచ్చినట్లులేదు. ఇంకా కాఫీ పడలేదు" నాలుకలాగినట్లవుతుంది. రోజూ కోడలు కాఫీ కలిపి మల్లి చేత పంపిస్తుంది. మల్లి కూడా ఓ మాటామంతీ లేకుండా కాఫీ గ్లాసు బల్ల మీద పెట్టి వెళ్ళిపోతుంది.

"ఏమండీ మీరు నాతో మాట్లాడి ఎన్నాళ్ళయ్యింది? నేను చేసిన తప్పేమిటి? మీరందరూ నన్నెందుకిలా దూరం చేస్తున్నారు?" కన్నీరు స్రవిస్తుండగా అడిగింది జలంధర.

అది మొదలు న్యూస్ పేపరు చదవడం, టి.వి. చూడడం, కాలం ఎలాగైనా గడుస్తుంది. కాని...కాని తన విషయంలో నిర్దాక్షిణ్యంగా గడుస్తోంది.

జలంధర తలుపు తీసి చూసింది "ఇంకా ఎవ్వరూ నిద్ర లేచినట్లులేదు. భర్త చంద్రకాంత్ మార్నింగ్ వాకింగ్‌కి వెళ్ళినట్లున్నాడు.

సూర్యకిరణాలు కిటికీ గుండా లోపలికి చొచ్చుకు వచ్చాయి. గడియారం వైపు చూసింది. టైము ఏడు గంటలు కావస్తోంది.

"అయినా తనకి టైముతో పనేముంది? అందరూ వుండి ఎవ్వరూ లేని ఒంటరి జీవితం తనది."

ఇంతలో జోళ్ళ చప్పుడు వినిపించి అటు వైపు చూసింది. భర్త చంద్రకాంత్ వీధి మెట్లెక్కి వస్తున్నాడు.

ఒక్క ఉదుటున అతనికి ఎదురుగా వెళ్ళింది. "ఏమండీ" అంటూ అతను బెదిరినట్లు చూశాడు. "ఎందుకిలా వచ్చావు? ముందు నీ గదిలోకెళ్ళు" అన్నాడు.

కోడలింకా లేచినట్లు లేదు "కాఫీ లేక చిరాకుగా వుంది" అంది

"కోడలికి జ్వరం. నేను కాఫీ కలిపితెస్తాను. నువ్వు నీ గదిలోకెళ్ళు" అన్నాడు హడావిడిగా లోపలికి నడుస్తూ.

"ఏమండీ మీరు నాతో మాట్లాడి ఎన్నాళ్ళయ్యింది? నేను చేసిన తప్పేమిటి? మీరందరూ నన్నెందుకిలా దూరం చేస్తున్నారు?" కన్నీరు స్రవిస్తుండగా అడిగింది జలంధర.

ఆ మాటలు చంద్రకాంత్ చెవులను సోకనే లేదు. గాలిలో కలిసిపోయాయి.

పది నిముషాల తరువాత మల్లి కాఫీ తెచ్చి బల్ల మీద పెట్టి వెనుదిరిగింది.

"మల్లి నువ్వు కూడా నాతో మాట్లాడవా?" బేలగా ప్రశ్నించింది.

"మీతో మాట్లాడుతూ కూచుంటే మాకెట్టా జరుగుతుందమ్మా? నాలుగిళ్ళలో పనిచేసుకుని బతికేటోళ్ళం" వెనుదిరిగి చూడకుండానే సమాధానం చెప్పి వెళ్ళిపోయింది మల్లి.

గాఢమైన నిట్టూర్పు వెలువడింది జలంధర నుండి.

లోపల అలికిడి మొదలయ్యింది. కొడుకు దినేష్, మనుమడు వినీత్ నిద్ర లేచినట్లున్నారు. తలుపులు తీసి లోపలికి తొంగి చూసింది. దూరంగా హాల్లో కాఫీలు తాగుతూ నవ్వుకుంటున్నారు.

"తనా నవ్వుల్ని పంచుకోలేదా? అమ్మో" గుండె మీదకెళ్ళింది చెయ్యి.

"అనుక్షణం తనని విసిరికొడుతున్నారు భర్త, కొడుకు-కోడలు, మనుమడు. మనుమడు వినీత్ అంటే తనకి ఎంతో ఇష్టం. వాణ్ణి పిలుస్తూ వుంటే దూరంగా పారిపోతున్నాడు. ఎందుకు?"

"ఇదివరలో తన దగ్గరే పడుకుని కథలు, కబుర్లు చెప్పమని ఎంత గొడవ చేసేవాడు. నానమ్మా నా కిది కావాలి, ఇదికావాలి అంటూ ఎన్ని కోరికలు కోరేవాడు."

ఇప్పుడు తన ఛాయలకే రావడం లేదు వినీత్. ఎప్పుడైనా తన మనసు లాగి "రా వినీత్ ఈ నాన్నమ్మ మీద కోపం వచ్చిందా?" అంటే "నేను చదువుకోవాలి! నాకు టైములేదు!" అంటూ లోపలికి పరుగెడుతున్నాడు. ఓ సారి ఎవళ్ళూ లే నప్పుడు వాణ్ణి గట్టిగా పట్టుకుని "వినీత్, వినీత్... ఏమైంది? నువ్వు నా దగ్గర కెందుకు రావు?" అంటూ నిలదీస్తే, వాడు చెప్పిన సమాధానం ఇంకా తన చెవులలో గింగురు మంటూనే వుంది. "నీ దగ్గరకెళ్తే అమ్మ చంపేస్తానంది" అని.

"తను కన్న కూతురు కంటే ఎక్కువగా చూసుకునే కోడలేనా ఇలా అన్నది?" మనసు బాధాతప్తమయ్యింది.

"అయ్యో కాఫీ తాగలేదు కదూ?" అనుకుంటూ స్టూల్‌మీది కాఫీ గ్లాసు అందుకుంది.

అది చప్పగా చల్లారిపోయింది.

"అది వేడి చెయ్యమంటే ఇంకో రభస తన ఆలోచనలకి అంతం లేదా?" చల్లటి కాఫీనే గటగట తాగింది.

ఏమిటో అంతా శూన్యంలా అనిపిస్తోంది.

క్రిందపడిన న్యూస్ పేపరుని చేతులోకి తీసుకుంది. అక్షరాల వెంటకళ్ళు పరుగెడుతున్నాయి. "పేపర్లో మాత్రం ఏముంది?" కొట్లాటలు, ఆకాశన్నంటే ధరలు, కోడలి మీద అత్త కిరసనాయిల్ పోసి ముట్టించడం, ఇంకా యాక్సిడెంట్లు అన్నీ " ఏం చదువుతుంది?" పేపర్ కిందికి గిరాటేసింది.

కొద్ది రోజుల క్రితం సంగతి గుర్తొచ్చింది జలంధరకి.

గదిలో ఒంటరిగా ఏమీతోచక మనవణ్ణి ఓసారి పేపర్ అడిగి తీసుకుంది.

"అంతే! ఇంట్లో అందరూ నానా రభసా చేశారు!" "పేపరు ఆవిడకెందుకిచ్చావు?" అంటూ వినీత్‌ని ఇంట్లో అందరూ తిట్టారు. మరునాటినించీ తన గదిలో మరో పేపరు పడుతోంది. "తను ముట్టుకున్న పేపరు వాళ్ళు ముట్టుకోరా?"

"తనకో పేపరు, తనకో టి.వి. తనకో ఫోన్ మాత్రం లేదు. అయినా తను ఎవరితో మాట్లాడాలి? ఒక్కగానొక్క కొడుకు. ఈ మధ్య వాడు కూడా ముఖం చాటేస్తున్నాడు. ఎందుకు?"

ఇంకా కోడలు నిద్ర లేచినట్లు లేదు. వెర్రి పిల్ల జ్వరంతో బాధపడుతోందో ఏమో? "ఇంట్లో మగరాయుళ్ళకి ఏ బాధా పట్టదు". "పోనీ తనే వెళ్ళి చూసొద్దామంటే, భర్త, కొడుకు కసిరి కొట్టరూ".

"కోడలంటే తనకెంత ప్రేమ. కూతుళ్ళు లేని తనకి కోడలే కూతురనుకుంది. ఇప్పుడా కోడలే తనని బద్ధ శత్రువులా చూస్తోంది."

కోడలు కాపురాని కొచ్చిన కొత్తలో సంఘటన ఒకటి గుర్తు కొచ్చింది. "కుంతల ఉద్యోగస్తురాలు!" వేగం నిద్ర లేవలేకపోయేది! అలాంటప్పుడు తనే ఆమెకి కాఫీ పట్టుకెళ్ళేది. ఓ రోజు కోడలు తొమ్మిదయినా నిద్ర లేవలేదు. తను కాఫీ పట్టుకుని ఆమె గదిలో కెళ్ళింది. కోడలుగాఢ సుషుప్తిలో మునిగి వుంది. మెల్లగా తట్టి లేపింది. త్రుళ్ళిపడిలేచింది కుంతల. తను నవ్వుతూ కాఫీ కప్పు అందించింది. సిగ్గుపడుతూ అందుకుంది కుంతల.

"అత్తయ్యా మీరు అమ్మకంటే ఎక్కువ! నన్ను ఎంతో అపురూపంగా చూస్తున్నారు. ఎప్పుడైనా ఒక రోజు నిద్రలేవడం ఆలస్యమైతే, నువ్వు ఆడపిల్లవు కావూ. ఇంత పొద్దెక్కేదాకా నిద్రపోతారా ఎవరైనా? రేపు అత్తారింటికెళ్తే అపుడు తెలుస్తుంది! నువ్విలా చేస్తే నీ అత్తగారు భద్రకాళి అవతారమెత్తదూ? అంటూ కేకలేసేది అమ్మ! కానీ...కానీ... అత్తయ్యా... మీ...రి...లా..." అంటూ తనని వాటేసుకుని ఆనంద బాష్పాలు రాల్చింది.

అలాంటి కోడలు ఈనాడు ఇలా...మనస్సు బాధతో మూలిగింది.

కోడల్ని పలుకరించినా పలుకదు. ఉరుకులు, పరుగులతో ఆఫీసుకెళ్తుంది. కొడుకు, మనుమడు కూడా అంతే! ఇక భర్త వాలంటరీ రిటైరమెంటు పెట్టుకున్నా, మళ్ళీ ఏదో ప్రైవేట్ ఉద్యోగంలో చేరి పోయాడు. ఆయన గారు కూడా తనని ఇలా ఒంటరి చేశారెందుకు? "ఇది ఏనాటి పాపమో? నిజంగా పాపమే.

ఒక్క సారి త్రుళ్ళిపడింది జలంధర.

ఆనాడు నవ్వుతూ చేసింది. ఈనాడు ఏడుస్తూ అనుభవిస్తోంది. అప్పుడు ఏ కన్నీరూ తనని కరిగించ లేదు. ఇప్పుడు తన కన్నీరు ఎవర్ని కరిగిస్తుంది?

"ఇలాంటి సంఘటన పునరావృతమవుతుందను కోలేదు. భగవాన్ నీ లీలలు విచిత్రాలు! అనంతాలు!"

టి.వి. ఆన్ చేసి రిమోట్ కంట్రోల్‌తో చానల్సు తిప్పసాగింది. ఏ ఛానల్ చూసినా పిచ్చి పాటలు, కోతిగంతులు, పుట్టినరోజులు, పెళ్ళిరోజులు, ఫోన్ ప్రసంగాలు, ఎడ్వర్టైజ్‌మెంట్లు బుర్రంతా పిచ్చిగా తయారయ్యింది.

టి.వి. కట్టేసి వచ్చి మంచం మీద వాలిపోయింది. తనేం చేసిందని ఇలాంటి ఒంటరితనం తనని వరించింది?

గతం వర్తమానాల మధ్య ఊగిసలాడుతోంది మనసు.

"తనూ ఒకప్పుడు కోడలే? ఆనాడు తన బాధ్యత తను సక్రమంగా నిర్వర్తించిందా? లేదు...లేదు... ఏ అజ్ఞాతశక్తో అరిచినట్లయ్యింది.

ఆనాడు అత్తగారు నీరు నిండిన కళ్ళతో చూసిన చూపు ఇప్పుడు తన గుండెల్ని పిండేస్తోంది.

ఒకసారి గతంలోకెళ్ళిన మనసు అంతలోనే తనను వచ్చి చేరింది.

"ఆమె పట్ల తన ప్రవర్తనకి కారణం వుంది. కాని ఇప్పుడు తనకేమయ్యింది? తను ఆరోగ్యంగా వుంది.

పనిపాటలు చెయ్యగలసామర్థ్యం వుంది. ఇంకా పెద్దగా వయస్సు అయిపోలేదు. ఇంకా తన వయస్సు యాభై నాలుగేళ్ళే. ఇప్పుడు ఈ నిర్బంధ జీవితం ఏమిటి?''

ఒక్క ఉదుటున లేచి కిటికీ దగ్గర నిలుచుంది. వీధి లోంచి వచ్చే పోయే వాళ్ళు కనిపిస్తారు అక్కడికి.

రెండు రోజుల క్రితం జరిగిన సంఘటన గుర్తొచ్చింది జలంధరకి.

తన స్నేహితురాలు కనకదుర్గ అటువైపుగా వస్తోంది. ''దుర్గా'' ఆనందోద్వేగంతో పిలిచింది.

ఒక్కసారి ఇటు వైపు తిరిగి. ''నాకు పని వుంది'' అంటూ వడివడిగా అడుగులు వేస్తూ వెళ్ళిపోయింది.

''ఏమిటీ మార్పు?'' కనకదుర్గ తనకు ప్రాణ స్నేహితురాలు.

నాలుగిళ్ల అవతలే ఆమె ఇల్లు ఇద్దరూ ఒకిరిళ్ళకి ఒకరు వెళ్తూ వస్తూ వుండేవారు. అప్పడాలు, వడియాలు కలిసి చేసుకునేవారు. సినిమాలకి, షాపింగులకీ కలిసి వెళ్ళేవారు. ఇద్దరూ కలిసి పత్రికలు కొని చదువుకునే వారు. టీవీ లొచ్చేక సీరియల్స్ చూసి వాటి మీద చర్చలు జరిపేవారు. మగ వాళ్ళు ఆఫీసులకి, పిల్లలు స్కూళ్ళకి వెళ్ళేక తామిద్దరూ ఉదయం పదినించీ, సాయంత్రం అయిదుగంటల వరకూ కలిసే వుండేవారు. అలాంటిది ఇవాళ ఇలా... మనస్సు గందరగోళానికి లోనయ్యింది.

మల్లి అన్నం తెచ్చి స్టూల్ మీద పెట్టి వెళ్ళిపోయింది.

''ఎందుకీ తిండి?'' ఏది ఏమైనా ఆకలి దప్పులు తప్పవుగా?'' ఏదో తిన్నాననిపించి మళ్ళీ మంచం మీద వాలిపోయింది. చిన్న కునుకు పట్టింది. ఇంతలో కిటికీకి దగ్గరగా ఏవో మాటలు వినిపించసాగేయి. అందులో ఓ గొంతు మల్లిది. ఇంకో గొంతు పక్క ఇంటి పంకజాక్షిది.

''ఏమే ఇంకా అక్కడే పనిచేస్తున్నావా?'' అడుగుతోంది పంకజం.

''సేత్తన్నానమ్మా! ఏటి సెయ్యడం నా మొగుడు తాగి తందనాలాడుతాడు. డబ్బు చాలదు. ఆ కుంతలమ్మగోరు బతిమాలాడ్తే ఒప్పుకున్నాను. నెలకి యెయ్యిరూపాయలిత్తన్నారు. నేపోతే సంటోడితో నానాయిబ్బెందీ పడేదాన్ని.''

''జాగర్తే మల్లీ నేను చెప్పకూడదుగానీ, ఏదో గుసగుసగా చెప్పింది'' పంకజం. తన చెవులకి ఆ మాటలు వినిపించలేదుగాని, అందులో ఏదో అంతరార్థం వున్నట్లు అనిపించింది.



''తనకేమయ్యింది?'' జలంధర బుర్రంతా గందరగోళంగా తయారయ్యింది.

మరునాడు మల్లి రాలేదు. ఇంట్లో అంతా ఆందోళన పడుతున్నారు. '' ఈవిడగారు ఎందుచేత రాలేదో?'' దినేష్ బండి వేసుకుని మల్లి ఇంటికి వెళ్ళాడు. రానని నిష్కర్షగా చెప్పిందట మల్లి. డబ్బులు ఎక్కువ ఇస్తానన్నాడట. అయినా రానని చెప్పిందిట. ఇంకో మాటందిట. బతికుంటే బలుసాకు తిన బతకొచ్చు. అని కూడా అందిట'' ఇంట్లో ఈ విషయాలన్నీ చర్చించుకుంటున్నారు.

భర్త చంద్రకాంత్ కాఫీ తెచ్చిపెట్టి, తరువాత అన్నం పెట్టి మాట్లాడకుండా వెళ్ళిపోయాడు.

''ఇదేమిటీ పరీక్ష?''

రెండు రోజులు గడిచాయి. జలంధరకి ఏమీ తోచడం లేదు. కిటికీ ఊచలు పట్టుకుని వీధిలోకి చూస్తూ నిలుచుంది.

వీధిలోంచి ఎందరో మనుషులు నడిచిపోతున్నారు. అందులో తెలిసిన వాళ్ళూ వున్నారు. తెలియని వాళ్లూ వున్నారు. ఇదివరకటి బంధాలు, అనుబంధాలు తనతో ఎవ్వరికీ లేవు.

కన్నులలో నీరు సుడులు తిరిగింది.

ఆ కన్నీటి తెరల మధ్య మల్లి రూపం స్పష్టాతిస్పష్టంగా కనుపిస్తోంది. ఇటే వస్తోంది మల్లి.

''మల్లీ!'' చప్పట్లు కొడుతూ గట్టిగా పిలిచింది.

మల్లి వచ్చింది కిటికీ దగ్గరగా.

''మల్లీ ఎందుకు రావడం మానేశావు?'' ఆత్రుతగా ప్రశ్నించింది.

## డ్రెస్ కోడ్

బిడ్డకు పాలిచ్చి మోడలింగ్‌కు వెళ్లే మగువలు ఎంతమంది వున్నారో చూపించండి అంటూ కొన్ని సంవత్సరాల కిందట సవాల్ విసిరిన 'దిల్ సే' ఫేమ్ మలైకా అరోరా ఇప్పుడు మరో కొత్త ఆరోపణ ఎదుర్కొంటోంది. స్టార్ వన్‌లో ప్రసారమయ్యే 'నాచ్ బైలే-2'కు జడ్జిగా వ్యవహరిస్తోన్న మలైకాను... ఎవరో ఏంటా డ్రెస్‌కోడ్ అని విమర్శించారుట. సగం ఎదలను మాత్రమే కప్పుతూ వుండే ఆ డ్రెస్సు కొంతమందికి ఎబ్బెట్టుగా అనేపించింది. అయితే మలైకా మాత్రం, ఎప్పుడూ మూసలోనే వెళ్లే వాళ్లకు నేను మోటుగా అనిపించవచ్చు. కొత్త జనరేషన్‌కు మాత్రం కాఫీ బైట్ చాక్లెట్‌లా అనిపిస్తున్నాను. విమర్శించే వారికి కామన్‌సెన్స్ లేకపోతే నేనేం చేయనూ అంటోంది.


''దాచకుండా చెప్పు'' అంది మళ్ళీ.

''అమ్మగోరూ మీకు...మీకు... అదేదోజబ్బటండీ. మీ దగ్గరకి వోరూ పోకూడదటండీ! అందరూ అనుకుంటున్నారు! నన్ను సెమించండమ్మా'' అంటూ వడివడిగా అడుగులేస్తూ రోడ్డు మీద నడుస్తున్న జనంలోకి కలిసిపోయింది మల్లి.

కుప్పకూలిపోయింది జలంధర.

''జీవితం ఎంత దుర్భరమైనది? ఈ సంఘంలో తనకు స్థానం లేదా? గుండె వేగం హెచ్చింది. మల్లి మాటలు పదేపదే గుర్తొస్తున్నాయి. అందరూ తనని వెలివేసినట్లు చూస్తున్నారు.''

''ఇప్పుడు తను జీవచ్ఛవం!'' అటుపై తను ఈ ఇంట్లో వుండి ఏం ప్రయోజనం? ఈ అనంత విశ్వంలో తన




మహా ప్రస్థానం ప్రారంభం కావాలి.

ఆ రాత్రి కన్ను పొడుచుకున్నా నిద్ర రాలేదు. ఒకనాడు ఒక దేవతను ఇంట్లోంచి వెళ్లిపోయేలా చేసి వైనం గుర్తుకొస్తోంది. ఆనాటి తన చర్య తనకే వికృతంగా కనిపిస్తోంది. ఆనాడు తనెందుకలా ప్రవర్తించింది?

మానవత్వానికే మచ్చు తెచ్చే ప్రవర్తన తనది. ఆనాడు... ఆనాడు... ఏం జరిగింది?

''అమ్మకి టిబి ఎటాకయిందిట. ఇంకా ప్రారంభంలోనే వుంది కాబట్టి మంచి మందులు, మంచి ఆహారం అందిస్తే త్వరలోనే కోలుకుంటుందని డాక్టర్ చెప్పారు'' అన్న భర్త వైపు కోపం చూసింది జలంధర

''ఏమిటీ? ఆ రోగిష్టావిడని ఇంట్లోనే వుంచి సాకుతారా? ఆ రోగం నా బిడ్డకు సోకితే నా గతి ఏమిటి? వీల్లేదు... ఆవిడ ఇక్కడ వుండడానికి వీల్లేదు'' క్రోధారుణనేత్రాలతో అంది తను.

''అమ్మని నేను తప్ప ఎవరు చూస్తారు జలంధరా?'' అన్నాడు భర్త చంద్రకాంత్

''వీల్లేదు! ఈ ఇంట్లో నేనైనా వుండాలి! ఆమైనా వుండాలి'' ఖరాకండిగా చెప్పింది తను

అప్పుడు అత్తగారి కనులలో కనిపించిన వేదనాభరిత భావం, ఇప్పుడు తలుచుకుంటేనే గుండె జల్లుమంటోంది.

ఆ రాత్రే ఆమె ఇల్లు వదిలి వెళ్లిపోయింది. ఒక చిన్న చీటి రాసిపెట్టి.

ఆ చీటీ సారాంశం...''నేను వెళ్లిపోతున్నాను. నా కోసం వెతకొద్దు. అని ఇంకా ఇలా రాసింది. నేను అస్తమయ సూర్యబింబాన్ని! మీరు ఉదయించే సూర్యబింబాలు''

''ఆ పాపం ఇలా కొట్టిందా? కనులు నీటి కడవలే అయ్యాయి'' తను చీటీ రాయవలసిన అవసరమూ లేదు. ఇప్పటికే తను ఇంట్లో అందరికీ దూరంగా వుంది

అర్ధరాత్రి ఇల్లు దాటింది.

హైదరాబాద్‌లో తన స్నేహితురాలు పరిమళ ఇంటికెళ్లింది. మాటల సందర్భంలో తన సంగతి చెప్పింది. అమ్మో! అంది పరిమళ.

''ఇక్కడ నువ్వుంటే నాకెలాంటి అభ్యంతరం లేదు జలంధరా! కానీ...కానీ... ఈసంగతి తెలిస్తే నా కుటుంబసభ్యులెవ్వరూ నీ ఉనికిని కూడా ఒప్పుకోరు '' అంటూ ఒక అడ్రస్ తెచ్చి ఇచ్చింది ''కారుణ్య ! సేవసదనం!''

తన నగలన్నీ పరిమళ చేత అమ్మించి లక్ష రూపాయల క్యాష్ పట్టుకొని బయలుదేరింది.

కారుణ్య సేవాసదనం ముందు ఆటో దిగింది మెల్లగా లోపలకి నడిచింది.

అక్కడ చిన్నా పెద్దా అన్ని వయసుల వాళ్లూ వున్నారు.వారు కారుణ్యలో సేదతీరుతున్నారు.

''అమ్మగారొస్తారు కూర్చోండి'' అని చెప్పి లోపలకి నడిచింది ఒకామె.

మరి కొద్దిసేపటికి డెబ్బై ఏళ్లు దాటిన ఓ స్త్రీ మూర్తి వచ్చింది. ఆమెను చూస్తూనే నిలువునా వణికిపోయింది జలంధర

''ఆమె... ఆమె.....తన అత్తగారు కరుణమ్మ! ఇంకా ఆమె బ్రతికే వున్నారా? బ్రతికి ఎందరికో నీడగా నిలిచారా?''

''ఇదెలా సాధ్యం?''

ఆమెకి ఎదురుగా వెళ్లింది. ''అత్తయ్యా ఈ పాపిని క్షమించగలరా? ఒకనాడు మిమ్మల్ని ఇంటి నుండి వెళ్లిపోయేలా చేశాను. ఇక్కడా ఇలా... ఎవ్వరికీ చెందని వ్యర్థ పదార్థంలా...''

ఆమె మాటల్ని మధ్యలోనే త్రుంచేస్తూ...''లే జలంధరా! ఆనాటి ఆ పరిస్థితి అది. అందరినీ రక్షించేవాడు ఆ భగవంతుడు. నువ్వు ఇక్కడ నిశ్చింతంగా వుండొచ్చు''

తనకు నిశ్చింతా? మెల్లగా లోపలకి నడిచింది కరుణమ్మ వెంట.

ఆరాత్రి కరుణమ్మ ఆప్యాయంగా అన్నం తినిపిస్తుంటే ''మీరు అత్తకాదు అమ్మ'' అంది జలంధర సజలనయనాలతో.

తనకు కేటాయించిన గదిలో ఇనుప మంచం మీద పడుకొని సీలింగ్ ఫ్యాన్ వైపు చూస్తూ ఆలోచిస్తోంది జలంధర.

గతం వర్తమానం మధ్య ఊగిసలాడుతోంది మనసు.

ఇక్కడ వీళ్లంతా ఎవరు? అనాథలా? రోగగ్రస్తులా?

తను భయంకరమైన ఈ రోగం బారిన ఎలా పడింది?భర్తను అనుమానించడానికి లేదు. ఆయన శ్రీరామ చంద్రుడు. మరి...మరి... లీలగా ఓ సంఘటన గుర్తుకొచ్చింది.

ఓసారి తన స్నేహితురాలి కూతురు పెళ్లి కెళుతోంది. భర్తకి సెలవులేక తను ఒక్కర్తినీ వెళ్లమన్నాడు. రైలు దిగి ఆటో ఎక్కింది. దార్లో ఆటో యాక్సిడెంటుకు గురై తనకి బలమైన గాయాలు అయ్యాయి. ఆటో డ్రైవర్ పాతికేళ్ల కుర్రాడు. డాక్టర్ తనకి రక్తం ఎక్కించాలని అన్నాడు. ఆటో డ్రైవర్ తనకు రక్తదానం చేశాడు. అంతే అంతకు మించి ఏం జరగలేదు...అదే అదే...తన పాలిట శాపంగా మారింది.

తనకి ఎయిడ్స్...

జలంధర మనసు కకావికలంగా వుంది.

''భగవాన్ నన్నెందుకు శాపగ్రస్తను చేశావు?'' ఎన్నో సార్లు కనిపించని దైవాన్ని ప్రశ్నించింది.

కొన్ని రోజులు గడిచాయి.కరుణమ్మ ఆదరణలో కాలమే తెలియడం లేదు జలంధరకి. తనకే కాదు అందరికీ ఆ వృద్ధ మూర్తే దేవత.

ఎందుకో తను మాత్రం ఏదో విధంగా ఫీలవుతునే వుంది. ఇక్కడ వుండే అర్హత తనకుందా? శాంతి నిలయం లాంటి కారుణ్యలో తనలాంటి వాళ్లు వుండకూడదు.

ఆరోజు ఉదయం మొక్కలకు నీళ్లు పెడుతున్న వృద్ధమూర్తి కరుణమ్మ దగ్గరికి వెళ్లింది.

''అత్తయ్యా నేను ఏ తప్పు చెయ్యలేదు'' అంది ఆమె పాదాల మీద వాలి.

''నాకు తెలుసు జలంధరా! ఇక్కడ వున్న ఈ అభాగ్యులందరూ తప్పు చెయ్యకుండా శిక్ష అనుభవిస్తున్న వారే! ఇంట్లో వారి నిరాదరణకు గురై ఇక్కడ సేదతీరుతున్నారు.

క్షణం కాలం ఆగి అంది కరుణమ్మా ''ఒకనాడు చావుకు దగ్గరగా వెళ్లిన నేను ఒక మహాత్ముని వల్ల ఈ స్థితికి ఎదిగాను. నువ్వు నిశ్చింతగా వుండు''

జలంధర కనులు నీటి చలమలే అయ్యాయి.

ఆ మానవతా మూర్తి ముందు నిలబడలేకపోయింది. ఆమె ఆదర్శం ముందు వయస్సు ఓడిపోతోంది. ఎనభైకి చేరువలో వున్న కరుణమ్మ ఇరవై ఏళ్ల వ్యక్తిలా ఉత్సాహంగా వుంది.

కానీ...కానీ...తను? మరి ఆలోచించలేకపోయింది. ఒక దృఢనిశ్చయం చోటుచేసుకుంది జలంధరలో.

ఆ రాత్రి ఒక ఉత్తరం రాసింది కరుణమ్మకి.

''అత్తయ్యా

నేను ఓడిపోయాను. ఒకనాడు నేనే శాశ్వతం అనుకొని మీరు ఇల్లు వదిలేలా చేశాను! కానీ.... ఇప్పుడు నేనే మరణానికి చేరువుగా వెళుతున్నా. మహోన్నత మానవతా మూర్తి అయిన మీ ముందు నిలబడే అర్హత నాకు లేదు''

''నేను వెళుతున్నాను''

''ఒక్కమాట అత్తయ్యా నా బ్యాగ్‌లో లక్షరూపాయలున్నాయి. వీటిని నాలాంటి అభాగ్యుల కోసం వెచ్చించండి. నాకోసం వెతకొద్దు.''

ఉత్తరాన్ని మరోసారి చదువుకొని బయటకు వచ్చింది. ఎదురుగా కరుణమ్మ కనిపిస్తే ఏడుపు తన్నుకొచ్చింది. కోడలిని ఓదారుస్తూ ''నువ్వెక్కడికి వెళ్ళక్కరలేదు. కన్నీళ్ళకి మించిన పశ్చాత్తాపం లేదు'' అంది. ఆ కరుణామూర్తి మాటలకు తలవంచుకుని ఆశ్రమంలోకి నడిచింది.